డీర్‌ పార్క్‌లో కార్తీక వన భోజనాలు



మన్సూరాబాద్‌ పోచమ్మ ఆలయంలో వ్రతం..

నాగోలు: జయచంద్రారెడ్డి చారిటబుల్‌ ట్రస్ట్‌ చైర్‌పర్సన్‌ దేవిరెడ్డి కమలసుధీర్‌ రెడ్డి ఆధ్వర్యంలో ఆటోనగర్‌ డీర్‌ పార్క్‌లో కార్తీక వనభోజన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాల వల్ల మరింత స్నేహపూర్వక వాతావరణం ఏర్పడుతుందన్నారు. అంతకుముందు ఉసిరి చెట్టుకు పూజా కార్యక్రమాలు నిర్వహించి దీపారాధన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆట, పాటలతో ఉత్సాహంగా గడిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని సీనియర్‌ మహిళలు, పలు డివిజన్ల బీఆర్‌ఎస్‌ మహిళా అధ్యక్షురాళ్లు, యువతులు తదితరులు పాల్గొన్నారు.

మన్సూరాబాద్‌..పోచమ్మ ఆలయంలో..

మన్సూరాబాద్‌ సాయినగర్‌కాలనీలోని పోచమ్మ ఆలయంలో కార్తీక బహుళ ఏకాదశి సందర్భంగా



కార్తీక వనభోజనంలో అన్నం వడ్డిస్తున్న కమల సుధీర్‌రెడ్డి

సామూహిక సత్యనారాయణ వ్రతం నిర్వహించారు. అనంతరం నిర్వహించిన పూజల్లో భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్‌ కొప్పుల విఠల్‌రెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

కరాటేతో స్వీయ రక్షణ

హస్తినాపురం: కరాటేతో ఆత్మరక్షణ పొందవచ్చని భూపేశ్‌గుప్తానగర్‌కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు నారగోని శ్రీనివాస్‌ యాదవ్‌ అన్నారు. డివిజన్‌ పరిధిలోని భూపేశ్‌గుప్తానగర్‌ కాలనీలోని సెయికో కాయ్‌ కరాటే ఇంటర్నేషనల్‌ ఆధ్వర్యంలో విద్యార్థులకు సెన్‌సాయి కిరణ్‌ మహరాజ్‌ ఆధ్వర్యంలో హస్తినాపురం జీహెచ్‌ఎంసీ కార్యాలయం ఆవరణలో మంగళవారం ఏర్పాటు చేసిన బెల్ట్‌ గ్రేడింగ్‌ టెస్ట్‌ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కరాటే నేర్చుకోవడం వల్ల మానసికంగా, శారీరకంగా ఉండడంతో పాటు సెల్ఫ్‌ డిఫెన్స్‌ క్రమశిక్షణ పెరుగు



విజేతలకు సర్టిఫికెట్లను అందజేస్తున్న శ్రీనివాస్‌యాదవ్‌

తుందన్నారు. కార్యక్రమంలో టెక్నికల్‌ డైరెక్టర్‌ టీ చంద్రమౌళి, ఆది, రాము, రామయ్య , అర్జున్‌, నరేశ్‌ తదితరులు పాల్గొన్నారు.

‘షిర్డీ సాయిబాబాపై దుష్ప్రచారాన్ని తిప్పికొట్టాలి’



మాట్లాడుతున్న షిర్డీ సాయి భక్త ఐక్యవేదిక అధ్యక్షుడు, ఆలయాల కమిటీ సభ్యులు

నాగోలు: షిర్డీ సాయిబాబాపై సామాజిక మాధ్యమాల్లో జరుగుతున్న దుష్ప్రచారాన్ని తిప్పికొట్టేలా ముందుకువెళ్తామని షిర్డీ సాయి భక్త ఐక్యవేదిక అధ్యక్ష, కార్యదర్శి, కోశాధికారి మంచికంటి ధనుంజయ, పీవీ సాయి, గుండా మల్లయ్య గుప్తా తెలిపారు. నాగోలులోని దేవకి కన్వెన్షన్‌ హాల్‌లో మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడారు. బాబాపై దుష్ప్రచారాన్ని ఎదుర్కొనేందుకు బుధవారం ఇదే హాల్‌లో కార్యక్రమం నిర్వహిస్తున్నామని ముఖ్య అతిథులుగా షిర్డీ సంస్థాన్‌ ముఖ్య కార్యనిర్వహణ అధికారి గోరక్ష మహదేశ్‌ గాడిల్కర్‌, విశ్రాంత జడ్జి చంద్రకుమార్‌, సాయితత్వ ప్రచారకులు ప్రసాద్‌, సాయి శ్రీనివాస్‌ హాజరుకానున్నట్లు తెలిపారు. ఈ విషయమై అవసరమైతే చట్టపరంగా కూడా చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కార్యక్రమంలో కమిటీ సభ్యులు శ్రావణ్‌ కుమార్‌, శ్రీనివాస్‌రెడ్డి, హనుమంతు, వెంకట్రాంరెడ్డి, ఈశ్వరమ్మ యాదవ్‌, రవీంద్రబాబు, సాయిబాబా, ప్రసాదరావు, హరి ప్రసాద్‌ రావు, మైనంపాటి ప్రసాద్‌, అనిల్‌, సాయి శ్రీనివాస్‌, చంద్రకుమార్‌, భానుప్రతాప్‌ పాల్గొన్నారు.

సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

మలక్‌పేట: అర్హులందరూ ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని మలక్‌పేట ఎమ్మెల్యే అహ్మద్‌ బలాల సూచించారు. పంజేషాహ క్యాంపు కార్యాలయంలో మంగళవారం లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్‌ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చార్మినార్‌ మండల పరిధిలోని ఉస్మాన్‌పుర, కట్టెలగూడ, ఫర్హత్‌నగర్‌, రాజనర్సింహానగర్‌, బాగ్‌–ఈ–జహరనా, గుడ్డిబౌలి, చంచల్‌గూడ, ఆజంపుర ప్రాంతాలకు చెందిన 26 మందికి చెక్కులు అందించామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్‌ నిహారిక, డిప్యూటీ తహసీల్దార్‌



షాదీ ముబారక్‌ చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే బలాల

మన్సూర్‌ అలీ సిద్దిఖీ, స్పెషల్‌ ఆర్‌ఐ అక్బర్‌ అలీఖాన్‌, ఆర్‌ఐ రిజ్వాన్‌, మజ్లిస్‌ నాయకులు ఉన్నారు.

నకిలీ పత్రాలు సృష్టించి..

ఓపెన్‌ ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌ ప్లాట్లను విక్రయిస్తూ మోసం చేస్తున్న ఒకరి అరెస్టు

నాగోలు: నకిలీ పత్రాలు సృష్టించి ఓపెన్‌ ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌ ప్లాట్లను ఇతరులకు రిజిస్టర్‌ చేయించి డబ్బులు తీసుకుని మోసాలకు పాల్పడుతున్న వ్యక్తిని మల్కాజ్‌గిరి ఎస్‌ఓటీ పోలీసులు, నాగోలు పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈసీఐఎల్‌ ఏఎస్‌ రావునగర్‌, లక్ష్మీపురికాలనీ చెందిన మన్నెం సంతోష్‌కుమార్‌ (45) రియల్‌ ఎస్టేట్‌ వ్యాపారం చేస్తుంటాడు. అమాయకులను ఎంచుకుని రిజిస్టర్డ్‌ ఓపెన్‌ ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌ ప్లాట్లకు తప్పుడు పత్రాలు సృష్టించి ఇతరులకు విక్రయిస్తుంటాడు. నాగోలు లక్ష్మీనర్సింహాకాలనీలో 2021లో 131 నంబర్‌ గల ఓపెన్‌ ప్లాట్‌కు పలు పత్రాలను సృష్టించాడు. 81 ప్లాట్‌లోని పశ్చిమ భాగాన్ని హరికృష్ణకు రూ. 30 లక్షలకు, మరికొంత భాగాన్ని శ్రీధర్‌కు రూ. 40 లక్షలకు, మరో కొత్త భాగాన్ని విజయకుమార్‌ భారతీదేవికి రూ. 30 లక్షలకు విక్రయించాడు. మళ్లీ అదేవిధంగా పత్రాలు సృష్టించి దోమకొండ చంద్రశేఖర్‌కు రూ. 10 లక్ష



నిందితుడు సంతోష్‌కుమార్‌

లకు విక్రయించాడు. విషయం తెలుసుకున్న బాధితులు నాగోలు పోలీస్‌ స్టేషన్‌ ఫిర్యాదు చేశారు. నాగోలు లక్ష్మీనర్సింహా కాలనీ వెంచర్‌లో మరో ప్లాట్‌కు నకిలీ పత్రాలు సృష్టించి సూర్యప్రకాశ్‌కు రూ. 37 లక్షలకు, అదే ప్లాట్‌ను రాజేశ్‌కు రూ.40 లక్షలకు విక్రయించాడు. ఈ విషయమై బాధితులు ఉప్పల్‌ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అలాగే నేరేడ్‌మెంట్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలోనూ అపార్ట్‌మెంట్‌ ప్లాట్‌ను అనేక మందికి విక్రయించి ఎవరికి పొజిషన్‌ ఇవ్వకుండా డబ్బులు తీసుకుని మోసం చేస్తున్నాడు. దీంతో ప్రభాకర్‌ అనే బాధితుడు నేరేడ్‌మెట్‌ పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు కేసు నమోదు చేశారు. అదేక్రమంలో సంజీవరెడ్డి నగర్‌, ఎల్‌బీనగర్‌ పోలీస్‌స్టేషన్ల పరిధిలోనూ పలువురికి నకిలీ పత్రాలు సృష్టించి ఓపెన్‌ ప్లాట్లు, అపార్ట్‌మెంట్‌ ప్లాట్లు విక్రయిస్తూ మోసం చేస్తున్న నిందితుడుని మల్కాజిగిరి ఎస్‌ఓటీ పోలీసులు, నాగోలు పోలీసులు మంగళవారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఘనంగా రాజ్యాంగ దినోత్సవం

- అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు
- ఘనంగా నివాళులర్పించిన నేతలు



జీఎస్‌ఐలో అంబేడ్కర్‌ విగ్రహం వద్ద నివాళులరిస్తున్న జీఎస్‌ఐ డిప్యూటీ డైరెక్టర్‌ జనరల్‌ ఎల్‌పీ సింగ్‌ తదితరులు

మలక్‌పేట: మూసారంబాగ్‌లో భారత రాజ్యాంగ 75వ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్‌ బహుజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు ముప్పిడి ధన్వంత్‌, జాతీయ భవనాల నిర్మాణ సంఘాల జేఏసీ అధ్యక్షుడు భ్యాగరి అనంతయ్య ఆధ్వర్యంలో చౌరస్తాలోని రాజ్యాంగ నిర్మాత డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యాంగ ఫలాలు అట్టడుగు వర్గాలకు చేరకుండా అగ్రవర్ణాల పాలకులు కుట్రలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో కార్మిక నాయకులు రాంచందర్‌రావు, ఆనంద్‌, శ్రీనివాస్‌, మహేశ్‌, సతీశ్‌, మురళి, ప్రభాకర్‌ చారి తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేటర్‌ ఆధ్వర్యంలో..

మూసారంబాగ్‌ కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మీ మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో కృష్ణతులసీనగర్‌లో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అంబేడ్కర్‌ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సందడి సురేందర్‌రెడ్డి, సురేందర్‌, కొప్పుల దినేశ్‌, చందు, ప్రవీణ్‌, లక్ష్మణ్‌, సంతోష్‌, పరశురాం, మనోజ్‌ తదితరులు ఉన్నారు.

బండ్లగూడలోని జీఎస్‌ఐ కార్యాలయంలో..

నాగోలు: నాగోలు డివిజన్‌ బండ్లగూడలోని జీఎస్‌ఐ కార్యాలయంలో డైరెక్టర్‌ అండ్‌ హెడ్‌ హర్మోహన్‌ మిసరా ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. జియాలిజికల్‌ సర్వే ఆఫ్‌ ఇండియా (జీఎస్‌ఐ) డిప్యూటీ డైరెక్టర్‌ జనరల్‌ ఎల్‌పీ సింగ్‌ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా డాక్టర్‌ బీఆర్‌ అంబేడ్కర్‌ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జీఎస్‌ఐ అధికారులు, ఉద్యోగులు, ఇతర సిబ్బందితో భారత రాజ్యాంగ ప్రవేశిక ప్రతిజ్ఞను చేయించారు. అనంతరం డిప్యూటీ డైరెక్టర్‌ మాట్లాడుతూ అణగారిన వర్గాల రిజర్వేషన్ల రూపకల్పనలో అంబేడ్కర్‌ కృషి ఎంతో ఉందని పేర్కొన్నారు. ప్రతిఒక్కరూ ఆయన బాటలో నడవాలని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎస్‌ఎన్‌ పాత్ర, డైరెక్టర్‌ అండ్‌ హెడ్‌ ఆఫీస్‌ హర్మోహన్‌ మిషరా, డిప్యూటీ డైరెక్టర్‌ రాజగోపాల్‌, జీఎస్‌ఐ ఎస్సీ, ఎస్టీ ఎంప్లాయీస్‌ వెల్ఫేర్‌ అసోసియేషన్‌ రీజినల్‌ సెక్రటరీ దళిత రత్న మధిర సత్యనారాయణ, సీఈసీ సంఘం ప్రతినిధులు, సభ్యులు బీ శ్రీనివాసరావు, ఏ మేఘరాజ్‌, బీ ఆనంద్‌ కుమార్‌, కిశోర్‌ కుమార్‌, బీ లింగయ్య, జీ మల్లేశ్‌, ఈ చంద్రయ్య, చక్రేశ్వర్‌, ఏ.శివ శంకర్‌, డీ దయానంద్‌, జే సత్యనారాయణ, మహిళా ప్రతినిధి విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ కార్యాలయంలో..

రంగారెడ్డి అర్బన్‌ బీజేపీ జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి ఆధ్వర్యంలో ఎల్‌బీనగర్‌లోని జిల్లా కార్యాలయంలో మంగళవారం రాజ్యాంగ దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యేటా నవంబర్‌ 26న రాజ్యాంగ దినోత్సవంగా జరుపుకోవాలని కేంద్ర ప్రభుత్వం 2015 నవంబర్‌ 19న గెజిట్‌ నోటిఫికేషన్‌ విడుదల చేసిందన్నారు. కార్యక్రమంలో గడ్డిఅన్నారం కార్పొరేటర్‌ ప్రేమ్‌ మహేశ్వర్‌రెడ్డి, ఇతర పార్టీ నాయకులు పాల్గొన్నారు.



ఎల్‌బీనగర్‌ బీజేపీ కార్యాలయంలో సామ రంగారెడ్డి తదితరులు..



మూసారంబాగ్‌ చౌరస్తాలో ధన్వంత్‌, అనంతయ్య తదితరులు



తులసీనగర్‌లో.. కార్పొరేటర్‌ బొక్క భాగ్యలక్ష్మి, సురేందర్‌రెడ్డి

రైతు బజారుల్లో కూరగాయల ధరలు

వనస్థలిపురం: సరూర్‌నగర్‌/ వనస్థలిపురం రైతు బజారుల్లో కూరగాయల ధరలు. (కిలో..రూపాయల్లో) టమాట రూ. 40, వంకాయ రూ. 40, బెండ రూ. 40, పచ్చిమిర్చి రూ. 28, కాకర రూ. 26, బీర రూ. 45, క్యాబేజీ రూ. 26, ఫ్రెంచి బీన్స్‌ రూ. 47, క్యారెట్‌ రూ. 60, దొండ రూ. 38, చిక్కుడు రూ. 35–55, గోకర రూ. 35, బీట్‌రూట్‌ రూ. 50, క్యాప్సికం రూ. 60, ఆలు రూ. 39, దోస రూ. 28, సొర రూ. 15, పొట్ల రూ. 23, ఉల్లిగడ్డ రూ. 45, చామగడ్డ రూ. 35. ఈ ధరలు బుధవారం ఉదయం 9 గంటల వరకు మాత్రమే అమల్లో ఉంటాయి.

రేపు సీనియర్‌ మహిళల కబడ్డీ జట్టు ఎంపిక

లింగోజిగూడ: సరూర్‌నగర్‌ ఇండోర్‌ స్టేడియంలోని కబడ్డీ గ్రౌండ్‌లో రంగారెడ్డి జిల్లా సీనియర్‌ మహిళల జట్టును ఈనెల 28న ఎంపిక చేయనున్నట్లు ఆ జిల్లా కబడ్డీ అసోసియేషన్‌ అధ్యక్షుడు రవికుమార్‌, ప్రధాన కార్యదర్శి సుధాకర్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. సాయంత్రం 3 నుంచి ఎంపిక ఉంటుందని పేర్కొన్నారు. పాల్గొనే మహిళలు 75 కిలోల లోపు ఉండాలని ఆధార్‌ కార్డును తప్పనిసరిగా తీసుకురావాలని సూచించారు. ఎంపికైన వారు డిసెంబర్‌ 7 నుంచి 10 వరకు జరిగే 71వ అంతర్‌జిల్లా పోటీల్లో పాల్గొననున్నట్లు పేర్కొన్నారు. పూర్తి వివరాలకు జీ.చంద్రమోహన్‌ 7661992581, రాజు 9000038272 లో సంప్రదించాలని వారు కోరారు.

లా స్టూడెంట్‌ మృతిపై కొనసాగుతున్న దర్యాప్తు

మలక్‌పేట: ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న లా స్టూడెంట్‌ శ్రావ్య కేసు దర్యాప్తు కొనసాగుతోంది. ఆమె మృతిపై అనుమానాలు వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులు మరోసారి ఫిర్యాదు చేశారు. పోస్టుమార్టం రిపోర్ట్‌ ఆధారంగా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు హామీనివ్వడంతో మృతదేహాన్ని స్వగ్రామం తక్రాజ్‌గూడ తండాకు సోమవారం రాత్రే తీసుకెళ్లారు. మృతురాలి కాల్‌డేటా, సెల్‌ఫోన్‌లోని ఫొటోలను సేకరించే ప్రయత్నంలో ఉన్నారు. శ్రావ్య తమ్ముడు సాయికిరణ్‌ ఫోన్‌పే ద్వారా పంపించిన రూ. 20 వేలు తన దగ్గరే ఉన్నాయా..? ఎవరికైనా పంపించిందా..? అనే కోణంలో దర్యాప్తు జరుగుతోంది. కన్సల్టెన్సీ నిర్వాహకులు నవీన్‌, విజయ్‌, శ్రావ్యను ప్రైవేట్‌ ఆసుపత్రికి తీసుకెళ్లిన కార్తీక్‌, సోనిని విచారించారు. కాల్‌ డేటా, పోస్టుమార్టం రిపోర్ట్‌ వస్తే మృతికి గల కారణాలు వెలుగులోకి వస్తాయని పోలీసులు తెలిపారు.

నిధులు మంజూరు చేయాలని వినతి

మహేశ్వరం: మండలకేంద్రంలో దర్గా కమ్యూనిటీ హాల్‌ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ముస్లిం నాయకులు మంగళవారం ఎమ్మెల్యే పీ సబితారెడ్డిని ఆమె నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. మండల కేంద్రంలోని హజరత్‌ సయ్యద్‌ కమాల్‌ షావలీ దర్గా ముస్లిం కమ్యూనిటీ హాల్‌ నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఆమెను కోరారు. ఈ విషయంపై ఆమె స్పందించి నిధులు మంజూరు చేస్తానని హామీనిచ్చారు.

సైదాబాద్‌ డివిజన్‌ సమగ్రాభివృద్ధికి కృషి

సైదాబాద్‌: సైదాబాద్‌ డివిజన్‌ సమగ్రాభివృద్ధికి కృషి చేస్తున్నామని కార్పొరేటర్‌ కొత్తకాపు అరుణ తెలిపారు. ఎల్‌సీహెచ్‌ చిన్న కాలనీలో జీహెచ్‌ఎంసీ అధికారులు, కాలనీవాసులతో కలిసి కమ్యూనిటీ హాల్‌ పనులకు మంగళవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కమ్యూనిటీహాళ్లతో ఆయా కాలనీలు, బస్తీలవాసులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ ఏఈ వెంకన్న, కాలనీ సభ్యులు శశాంక్‌, అశ్విన్‌, అనిల్‌ పాల్గొన్నారు.



కమ్యూనిటీ హాల్‌ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్‌ అరుణ

అధ్వానంగా సాహెబ్‌నగర్‌-హయత్‌నగర్‌ రోడ్డు..!



సామనగర్‌ సమీపంలో పైప్‌లైన్‌ కోసం తవ్విన గుంత

ఎల్‌బీనగర్‌: సాహెబ్‌నగర్‌ నుంచి హయత్‌నగర్‌ వెళ్లే రోడ్డు అధ్వానంగా మారింది. పలువురు అనుమతుల్లేకుండా డ్రైనేజీ, నల్లా కనెక్షన్ల కోసం అలాగే జలమండలి విభాగం డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్ల కోసం రోడ్డును తవ్వారు. అయితే పనులు పూర్తికాగానే గుంతలను పూర్తిస్థాయిలో పూడ్చకపోవడంతో వాహనదారులు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మరోవైపు ఈ రోడ్డు దశాబ్దాల క్రితం వేశారు. ప్రస్తుతం పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా సరిపోవడం లేదని వాహనదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతుతో పాటు విస్తరించాలని పలువురు కోరుతున్నారు.

డయాబెటిస్‌ను నిర్లక్ష్యం చేయొద్దు

లయన్స్‌ క్లబ్‌ వైద్యాధికారి డా.మహేంద్రకుమార్‌రెడ్డి

మహేశ్వరం: డయాబెటిస్‌ను ఎవరూ నిర్లక్ష్యం చేయొద్దని కందుకూరు లయన్స్‌ క్లబ్‌ వైద్యాధికారి డా.మహేంద్రకుమార్‌రెడ్డి అన్నారు. మంగళవారం కందుకూరు మండల కేంద్రంలోని లయన్స్‌ క్లబ్‌ ఆధ్వర్యంలో డయాబెటిస్‌ టెస్ట్‌ క్యాంపును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మారుతున్న జీవన శైలితో వస్తున్న జబ్బుల్లో ముఖ్యమైనది మధుమేహం అన్నారు. ఇది ఒక మెటబాలిక్‌ జబ్బు కానీ మహమ్మారిగా మారిందన్నారు. దేశంలో డయాబెటిస్‌ విస్తరిస్తుందని దీనిని నిర్లక్ష్యం చేయొదని సూచించారు. అంతకుముందు 90 మందికి పరీక్షలు చేయగా.. ఎనిమిది మందికి వ్యాధి నిర్ధారణ అయ్యింది. రక్తపోటు పరీక్షలు నిర్వహించి అవసరమైన



వారికి మందులు అందజేసి, పలు సలహాలు, సూచనలు అందించారు. కార్యక్రమంలో కందుకూరు మండల లయన్స్‌ క్లబ్‌ అధ్యక్షుడు సురసాని విఠల్‌రెడ్డి, క్లబ్‌ కార్యదర్శి తీగల జగదీశ్వర్‌రెడ్డి, కోశాధికారి కుంచకూరి వెంకటేశ్వర్లుగుప్తా, జిల్లా కేబినెట్‌ అదనపు కార్యదర్శి తాళ్ల అంజయ్య, మాజీ అధ్యక్షుడు నిమ్మ అంజిరెడ్డి, సభ్యులు గుండ్ర సుధాకర్‌రెడ్డి, శ్రీనివాస్‌ రెడ్డి, ఎగ్గడి సత్తయ్య పాల్గొన్నారు.

కాంగ్రెస్‌లో పలువురి చేరిక

మహేశ్వరం: తెలంగాణ ఉద్యమకారులను బీఆర్‌ఎస్‌, మాజీ సీఎం కేసీఆర్‌ నట్టేట ముంచారని మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌ విమర్శించారు. కందుకూరు మండలానికి చెందిన పలువురు ఉద్యమకారులు, బీఆర్‌ఎస్‌ నాయకులు, కార్యకర్తలు మంగళవారం కాంగ్రెస్‌ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రజలను మాజీ సీఎం కేసీఆర్‌, ఆయన కుటుంబ సభ్యులు నమ్మించి మోసం చేశారన్నారు. ఉద్యమకారులు, కవులు, కళాకారులు, విద్యార్థులు, మేధావులను సైతం కేసీఆర్‌ నట్టేట ముంచి గద్దెనెక్కారన్నారు. కాంగ్రెస్‌ ప్రభుత్వంలో సీఎం రేవంత్‌రెడ్డి ఉద్యమకారులను గౌరవించి వారికి న్యాయం చేస్తున్నారని పేర్కొన్నారు. గత ఎన్నికల సమయంలో ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను సీఎం రేవంత్‌రెడ్డి నెరవేర్చుతారన్నారు. చేరిన వారిలో రమేశ్‌



పార్టీలో చేరిన నాయకులతో మాజీ ఎమ్మెల్యే కేఎల్లార్‌

చారి, గుడ్లపల్లి రాములు, పద్మ, అమృత, పి.నర్సింహ, భాషాగౌడ్‌, గడిగ రవి, జంగయ్య పలువురు ఉన్నారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీ ఫ్లోర్‌ లీడర్‌ జంగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, కాంగ్రెస్‌ మండలాధ్యక్షుడు కృష్ణానాయక్‌ పాల్గొన్నారు.

నేడు విద్యుత్‌ సరఫరా ఉండని ప్రాంతాలు

సైదాబాద్‌: చెట్లకొమ్మల తొలగింపు, మరమ్మతుల కారణంగా ఆస్మాన్‌ఘడ్‌ ట్రాన్స్‌కో డివిజన్‌ పరిధిలో బుధవారం విద్యుత్‌ సరఫరాలో అంతరాయం ఉంటుందని డీఈ విష్ణువర్ధన్‌రెడ్డి మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నాగ దేవాలయం, మండల్‌ ఆఫీస్‌, బాలదానమ్మ బస్తీ, మోర్‌ సూపర్‌ మార్కెట్‌, గణేశ్‌ టెంపుల్‌ మెయిన్‌రోడ్‌, మౌలా కా చిల్లా, హస్మీ హోటల్‌, చమేలీకా మండువా, హుస్సేన్‌ కోటి, రహ్మానియా మదర్సా, సోమ్‌నాథ్‌ టెంపుల్‌, హమస్‌నగర్‌, సుల్తానా బేకరీ, రహ్మత్‌నగర్‌, కుల్సుం మజీద్‌, ఏసీపీ ఆఫీస్‌, సైదాబాద్‌ మెయిన్‌రోడ్‌, పూసలబస్తీ, రెడ్డిబస్తీ పరిసర ప్రాంతాలు. అలాగే మధ్యాహ్నం 2:30 నుంచి సాయంత్రం 5 గంటల వరకు యూనిక్‌ స్కూల్‌, గౌస్‌ కేఫ్‌, ఇమ్లిబన్‌ మజీద్‌, ముర్తుజానగర్‌, సాదత్‌నగర్‌, బడా చంద్రానగర్‌, తలాబ్‌కట్ట మెయిన్‌రోడ్‌, ఫతేషా మజీద్‌, బన్నాక, క్యూబా మజీద్‌, బీబీ బజార్‌, జాఫ్రీగల్లీ, శ్రీకార్‌ టల్‌, భోజిరెడ్డి కాలేజ్‌, గణేశ్‌ టెంపుల్‌, వినయ్‌నగర్‌, పూసలబస్తీ, ఇండియన్‌ పెట్రోల్‌ పంప్‌, స్టాండ్లీ స్కూల్‌, దర్గా ఏ ఉజాలేషా, జీవన్‌జంగ్‌ కాలనీ, డీ క్వార్టర్స్‌ పరిసర ప్రాంతాల్లో విద్యుత్‌ సరఫరా ఉండదని వినియోగదారులు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

బైరామల్‌గూడ సబ్‌ స్టేషన్‌ పరిధిలో..

చంపాపేట: మరమ్మతుల కారణంగా బైరామల్‌గూడ సబ్‌ స్టేషన్‌ పరిధిలో బుధవారం విద్యుత్‌ సరఫరా నిలిపివేయనున్నట్లు ఏఈ శ్రీనివాస్‌ తెలిపారు. శ్రీనివాసనగర్‌ 33/11 కేవీ విద్యుత్‌ ఫీడర్‌ పరిధిలో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు శ్రీనివాసనగర్‌, శ్రీరామ్‌నగర్‌, తపోవన్‌, గ్రీన్‌పార్క్‌ కాలనీల్లో కరెంట్‌ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

పార్టీ కోసం పని చేసేవారికి గుర్తింపు



ఎమ్మెల్యే రంగారెడ్డిని సన్మానిస్తున్న మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌ లక్ష్మి, శ్రీనివాస్‌

మలక్‌పేట: పార్టీ కోసం పని చేసేవారికి తప్పకుండా గుర్తింపు ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. హైదరాబాద్‌ వ్యవసాయ మార్కెట్‌ కమిటీ చైర్‌పర్సన్‌ చేకోలేకర్‌ లక్ష్మి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్‌ మంగళవారం ఆయన కార్యాలయంలో ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. రైతుల సంక్షేమం, అన్నదాతకు గిట్టుబాటు ధర కల్పించి వారికి అండగా ఉండాలని ఎమ్మెల్యే సూచించారని లక్ష్మి తెలిపారు. కార్యక్రమంలో డైరెక్టర్లు ప్రత్యూష, కిషన్‌సింగ్‌, షకీల్‌, నాయకులు మహేశ్‌, షాహేద్‌ఖాన్‌ తదితరులు ఉన్నారు.

అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సమీక్ష

మలక్‌పేట: స్థానిక ఎమ్మెల్యే అహ్మద్‌ బలాల పంజేషాహ కార్యాలయంలో జీహెచ్‌ఎంసీ సర్కిల్‌–6, డిప్యూటీ కమిషనర్‌ జయంత్‌తో మంగళవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నియోజవర్గ అభివృద్ధి పనులపై సమీక్షించారు. పెండింగ్‌ పనులు సత్వరమే పూర్తి చేయాలని, అలాగే డివిజన్ల వారీగా కొత్త పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని సూచించారు. అదేవిధంగా సమగ్ర కుటుంబ సర్వే వివరాలు అడిగి తెలుసుకున్నారు.

వైభవంగా ఎల్లమ్మ కల్యాణం



కల్యాణంలో పాల్గొన్న ఉప్పల శ్రీనివాస్‌ -స్వప్న దంపతులు

నాగోలు: హయత్‌నగర్‌ పరిధిలోని సాయి శ్రీనివాస బాటిల్‌ కంపెనీలో మంగళవారం ఎల్లమ్మ కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. టీపీసీసీ ప్రచార కమిటీ రాష్ట్ర కో కన్వీనర్‌ ఉప్పల శ్రీనివాస్‌ గుప్తా దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో ప్రతిఒక్కరూ సుఖ సంతోషాలతో ఉండాలని ఆయన ఆకాంక్షించారు. సీఎం రేవంత్‌ రెడ్డి నాయకత్వంలో ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం చర్యలు చేపట్టిందని పేర్కొన్నారు.

ఐఫోన్‌ 16 పేరిట మోసం

నాగోలు: ఐఫోన్‌ 16 పేరిట మోసం చేసిన ఘటన ఎల్‌బీనగర్‌ పోలీస్‌స్టేషన్‌ పరిధిలో జరిగింది. ఎల్‌బీనగర్‌ ఇన్‌స్పెక్టర్‌ వినోద్‌ కుమార్‌ తెలిపిన వివరాల ప్రకారం.. ఎల్‌బీనగర్‌లోని మన్సూరాబాద్‌ శ్రీనివాస కాలనీకి చెందిన బురు రేశ్వంత్‌ గౌడ్‌ (20) తల్లిదండ్రులతో కలిసి ఉంటున్నాడు. ఈనెల 14న ఐఫోన్‌ 16 కోసం ఓఎల్‌ఎక్స్‌ యాప్‌లో వెతికాడు. తన వద్ద ఐఫోన్‌ 16 ఉందని, రూ. 80 వేలకు ఇస్తానని ఒకరు రేశ్వంత్‌గౌడ్‌కు కాల్‌ చేశాడు. ఫోన్‌ చూసిన తర్వాత డబ్బులు చెల్లిస్తానని రేశ్వంత్‌గౌడ్‌ చెప్పగా అదేరోజు మధ్యాహ్నం మెట్రోస్టేషన్‌ దగ్గర రేశ్వంత్‌గౌడ్‌ కుస్మంత్‌ జయంత్‌ అనే వ్యక్తి కలుసుకున్నారు. ఫోన్‌ చెక్‌ చేసిన తర్వాత సదరు వ్యక్తి డబ్బులు చెల్లించాలని రేశ్వంత్‌గౌడ్‌ను కోరాడు. దీంతో వాట్సాప్‌ ద్వారా యూపీఐ క్యూఆర్‌ కోడ్‌ పంపాడు. రేశ్వంత్‌గౌడ్‌ రూ. 80 వేలను మూడు దఫాలుగా పంపాడు. కానీ కుస్మంత్‌ జయంత్‌ తనకు పేమెంట్‌ రాలేదని చెప్పాడు. నువ్వు పంపిన ఐడీకే డబ్బులు పంపించానని నిలదీయగా సదరు వ్యక్తి అక్కడి నుంచి జారుకున్నాడు. రేశ్వంత్‌గౌడ్‌ ఖాతా నుంచి కూడా డబ్బులు కట్‌ అయ్యాయి. దీంతో మోసపోయానని గ్రహించిన రేశ్వంత్‌గౌడ్‌ ఎల్‌బీనగర్‌ పోలీసులకు సోమవారం ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

సీఎం పర్యటనకు ఏర్పాట్లు

పహాడీషరీఫ్‌: వివాహ విందుకు సీఎం రేవంత్‌రెడ్డి హాజరుకానున్న నేపథ్యంలో జల్‌పల్లి–మామిడిపల్లి పీ–7 కార్గో రోడ్డు వెంట మరమ్మతులు చేపట్టారు. మామిడిపల్లి సమీపంలోని పద్మజా ఫామ్‌ గ్రోవ్స్‌ రిసార్ట్‌లో ఈ నెల 29వ తేదీన తన సోదరుడి కూతురు రిసెప్షన్‌కు సీఎం హాజరవుతున్న నేపథ్యంలో అధికారులు రహదారిలో ఇబ్బందులు లేకుండా పనులు చేపట్టారు. కార్గో రోడ్డులో చెత్తాచెదారం లేకుండా ప్రత్యేక డ్రైవ్‌ చేపట్టడంతో పాటు పద్మజా రిసార్ట్‌ నుంచి మామిడిపల్లి వరకు కార్గో రోడ్డు మధ్యలో ఉన్న చెట్లకొమ్మలను తొలగించి సున్నం, జాజుతో అలంకరించారు. అదేవిధంగా శ్రీరాంకాలనీ వై జంక్షన్‌ వద్ద రోజుల తరబడిగా గోతులమయంగా మారిన కార్గో రోడ్డులో నూతనంగా బీటీ వేశారు. సీఎం పర్యటన కారణంగా అయినా కొత్త రోడ్డు వేయడంపై వాహనదారులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.